తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం 14 నవంబర్ 2025
పేజీలు : 10





# భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి



10లో..

మరమ్మతులు చేస్తుండగా ఘటన

ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

భవన యజమానిపై కేసు నమోదు

మృతుల కుటుంబాలకు న్యాయం చేస్తాం : ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

# జిల్లా ప్రగతికి కృషి చేయాలి

దిశా సమావేశంలో ఎంపీ రఘునందన్ రావు







**సిద్దిపేట బ్యూరో, నవంబర్ 13 (జనం సాక్షి ):** జిల్లా ప్రగతికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. గురువారం ఐడిఓసిలోని ప్రధాన సమావేశ మందిరంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు, పనుల ప్రగతిపై జిల్లా అభివృద్ధి, పర్యవేక్షణ (దిశా) సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ గత దిశా సమావేశానికి సంబంధించిన యాక్షన్ టేకెన్ రిపోర్ట్, గత ఎంపీల కాలంలో మంజూరైన నిధుల వివరాలు సమర్పించాలని, ఇప్పటికే 17వ లోకసభ పెండింగ్ బకాయిలు చెల్లించడం జరుగుతుందని, 16వ లోకసభకు సంబంధించిన పెండింగ్ బిల్లుల వివరాలు సమర్పించినట్లయితే పార్లమెంట్లో మాట్లాడి వాటిని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. దుబ్బాక నియోజక వర్గంలో 998 రెండు పడక గదుల ఇళ్లు కట్టి ఉన్నాయని, 600 మంది లబ్ధిదారుల ఇళ్లు మంజూరు చేయగా, మిగిలిన ఇళ్లలో ఉంటున్న వారిలో అర్హత ఉన్న వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలని అన్నారు. జిల్లాకు మొత్తం 13276 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 11201శాంక్షన్ ఇవ్వడం జరిగిందని, మొదటి విడతలో 10300 ఇళ్లకు నిర్మాణ స్థాయిలవారీగా నిధులు మంజూరయ్యాయని హౌసింగ్ అధికారులు తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖలో 2025 ఆర్థిక సంవత్సరంలో రూ.8 లక్షల చొప్పున 75 అంగన్వాడీ భవనాలు మంజూరు అయ్యాయనీ, సకాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, అందులో స్థలం సమస్యలు ఉన్నవాటిని కలెక్టర్ పర్యవేక్షించి పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాకు 37 గ్రామపంచాయితీ భవనాలు మంజూరు కాగా అందులో 18 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు తెలుపగా, జిల్లాలో 50 సంవత్సరాలు పూర్తయిన, ఇంకా పూర్తిగా జిపి భవనాలు లేని గ్రామాల వివరాలను, పెండింగ్ ఎంపి లాండ్ వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎంపి లాండ్ నిధులతో ఎక్కడ పనులు మంజూరు అయ్యాయో వాటి వివరాలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. 2019-20 నుండి మంజూరై పెండింగ్‌లో ఉన్న లోకసభ పనులను వెంటనే పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్ లో ఉన్న పనుల పురోగతిపై దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేసేలాచూడాలని, పనులను పూర్తి చేయడంలో గుత్తేదారులు అలసత్వం వహించకుండా హెచ్చరించి పనులు పూర్తి చేసేలా చూడాలని యంపి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్కూల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారుల విస్తరణ పనులను రైతులు, సాధారణ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్కువ ఖర్చుతో ఎక్కువ పనులు చేపట్టాలని, గోసాన్ పల్లి సబ్ స్టేషన్ పనులు త్వరితగతిన ప్రారంభించాలని, విద్యుత్ ఘాతంతో ప్రమాదాలకు గురైన బాధితులు, వారి కుటుంబాలకు సహకారం అందించాలని, మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గంలోని చివరి గ్రామాల వరకు కాలువలు, చెరువుల ద్వారా నీళ్లు అందించాలని, పియం సూర్యఘర్ పథకం దుద్దెడలో అమలు చేసే మిగతా 2లో..

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఉప్పరీపల్లి లో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**ఉప్పునుంతల జనం సాక్షి :** తెలంగాణలో రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం నల్లమల్ల ముద్దుబిడ్డ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని ఉప్పరీపల్లి గ్రామంలో గురువారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతులు ఆరు కాలం కష్టపడి పండిం చిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి క్వింటాలకు మిగతా11లో



# పీఆర్వో ప్రజలతో పోలీసులను కలిపే వంతెన కావాలి

వనపర్తి పోలీస్ పిఆర్ఓ రాజా గౌడ్‌కు అరుదైన గౌరవం

డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్న వనపర్తి జిల్లా పీఆర్వో ను అభినందించిన జిల్లా ఎస్పి రావుల గిరిధర్

**వనపర్తి బ్యూరో నవంబర్ 13 జనంసాక్షి**
పీఆర్వో, ప్రజలతో పోలీసులను కలిపే వంతెన కావాలని, పోలీసు ప్రతిభ సమాచారం సమయా నికి, సమర్థంగా చేరవేయడంలో మిగతా11లో

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

- జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్

**మెదక్, నవంబర్ 13 (జనం సాక్షి):**
జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం ఆధారంగా కొల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మోరు ఆలయం వెనుక జూదం ఆడుతున్న వ్యక్తులపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని, వారివద్ద నుండి రూ.16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు, 52 ఆట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన వస్తువులు పట్టుబడిన నలుగురు జూద గాళ్లను కొల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతు న్నాయని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ



ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకు ంటున్నారని పేర్కొన్నారు. కష్టపడానిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.



## కున్ని విద్యార్థుల విజయకేతనం

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి):** కృష్ణ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కృష్ణాలో జరిగిన చదువుల పండుగ సందర్భంగా నిర్వహించిన స్పెల్ బీ తెలుగు %ు% ఇంగ్లీష్ చదవడం, క్విజ్ పోటీలలో పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కున్ని విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. యుపీఎస్ స్థాయిలో జరిగిన నాలుగు ఈ వెంట్లలోనూ ప్రథమ బహుమతులు కైవసం చేసుకోవడంతో పాటు మొత్తం 11 మంది విద్యార్థులు విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయిలో జరగబోయే పోటీలకు కృష్ణ మండలానికి ప్రాతినిధ్యం వహించను న్నారు. విద్యార్థులఅత్యుత్తమ ప్రతిభపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. సంతోషి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల చైర్మన్ దీప , గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు మరింత ప్రతిభ చూపాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## గుర్జాల్ బీటీ రోడ్డు పనులు ప్రారంభం



**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి ):** కృష్ణ మండలం కృష్ణ బ్రిడ్జి నుంచి గర్జాల్ వరకు బిటి రోడ్డు పనులను గురువారం ప్రారంబించారు. రాష్ట్ర మంత్రి డా వాకిటి శ్రీహరి చొరవ తో బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగిందనీ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కృష్ణ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , ఎంపీడీఓ విజయలక్ష్మి , గుర్జల్ సంతోష్ పాటిల్ , కీరప్ప పాటిల్ టెంకాయ కొట్టి జేసీబీ పూజ చేసి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గుర్జాల్ పంచాయత్ కార్యదర్శి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గోపాల్ రావుకు ఘన నివాళులు

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనం సాక్షి)** ఇటీవల మరణించిన చాగదోన గోపాల్ రావు మృతి పట్ల అఖిలపక్ష నాయకులు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. గోపాలరావు దినాకర్మల సందర్భంగా రెవిన్యూ కాలనీలో ఆయన స్వగృహం దగ్గర అఖిలపక్ష నాయకులు గోపాలరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



# వియత్నాంలో ఏఐ శిక్షణ ఇస్తున్న గీతం అధ్యాపకుడు

**పటాన్చెరు నవంబర్ 13 (జనం సాక్షి)** గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాదులోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నిరంజన్ అప్పస్వామి వియత్నాంలోని హొచిమిన్ నగరం లో అంతర్జాతీయ విద్యా శిక్షణ కోసం వెళ్లారు. ఆయన నవంబర్ 10 నుంచి 22 వరకు వియెన్ డాంగ్ కళాశాలలో 'కృత్రిమ మేధస్సు (ఏఐ) బిల్డర్ బ్యూట్ క్యాంప్ – చేయడం ద్వారా నేర్చుకోండి, ఆలోచించడం ద్వారా నిర్మించండి' అనే ఆచర ణాత్మక కార్యశాలను నిర్వహిస్తున్నారు. రెండు వారాల ఈ వర్క్ షాపులో చురుకైన అభ్యాసం ద్వారా విద్యార్థులను చైతన్యపరచడానికి, ప్రయో గాలు చేయడానికి, ఆవిష్కరణలను ప్రోత్సహి ంచడం ద్వారా సిద్ధాంతాని (థియరీ)కి మించి నేర్చుకోవడానికి ఆయన సాయపడతున్నారు. కోడ్, సృజనాత్మకత ద్వారా తమ ఆలోచనలు ఎలా సజీవంగా



వస్తాయో యువకులు గ్రహించి నప్పుడు, వారిలో వెలుగును చూడడం ఎల్లప్పుడూ స్ఫూర్తిదా యకంగా ఉంటుందని డాక్టర్ నిరంజన్ అన్నారు. 'నిజమైన అభ్యాసం అనేది ఉత్సుకత, ధైర్యంతో కలిసినప్పుడు జరుగుతుంది. ప్రయత్నిం చడానికి, విఫలమవడానికి, మళ్లీ నేర్చుకోవడానికి ధైర్యాన్ని ఇస్తుంది. వియత్నాంలో నేను చూసిన ఉత్సాహం, వాతావరణం ఆ నమ్మకాన్ని పునరు ద్ఘాటిస్తుంది' అని డాక్టర్ నిరంజన్ వ్యాఖ్యాని ంచారు. వియెన్ డాంగ్ కళాశాల ఆతిథ్యం, సహకారానికి ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, అర్థవంతమైన మార్పు కోసం, తదుపరి తరం ఏఐ ఆవిష్కర్తలను పెంపొందించడానికి ఎదురు చూస్తున్నట్టు తెలిపారు. దాదాపు 26 ఏళ్ల బోధనానుభవంతో, డాక్టర్ నిరంజన్ గతంలో వియెన్ డాంగ్ కళాశాలలో జావా, ఫ్లట్టర్ లలో ఆచరణాత్మక శిక్షణతో పాటు కృత్రిమ మేధస్సుపై ఆతిథ్య ఉపన్యాసాలు ఇచ్చారు. విద్యా భాగస్వా మ్యాలను పెంపొందించడంలో, విద్యార్థుల నైపు ణ్యాలను పెంచడంలో ఆయన నిరంతర ప్రయత్నా లు వియత్నాం విద్యా వ్యవస్థపై శాశ్వత ప్రభావాన్ని చూపుతాయనడంలో అతిశయోక్తి లేదు. అంతర్జా తీయ స్థాయిలో విద్యా బోధన, ప్రపంచ అభ్యాస కార్యక్రమాలలో డాక్టర్ నిరంజన్ చురుకుగా పాల్గొనడం వల్ల గీతం ఖ్యాతి పెరగడమే కాకుండా, సరిహద్దులకు అతీతంగా ఆవిష్కరణ, సహకార స్ఫూర్తిని కూడా బలోపేతం చేస్తుంది.



## ఎంపీవోగా బాధ్యతలు స్వీకరణ

**పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి) :** పాపన్నపేట (ఎంపీవో) మండల పంచాయతీ అధికారిగా శ్రీశైలం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరిం చారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం మండలం చెంది న ఆయన టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలో ఉత్తీ ర్ణత సాధించి ఈ విధుల్లో చేరారు. అంతకముందు గ్రూప్ 4లో ప్రతిభ చాటి నర్సాపూర్ మున్సిపల్ కార్యాల యంలో జూనియర్ అకౌంటెంట్‌గా విధులు నిర్వహించారు.

## న్యాయవాదిపై దాడి అమానుషం

న్యాయవాద రక్షణ చట్టం అమలు పరచాలి

కల్వకుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జే. నరేందర్ రెడ్డి

**కల్వకుర్తి నవంబర్ 13(జనం సాక్షి)** నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో బలవంతంగా కారును స్వాధీనం చేసుకుని అనిల్ కుమార్ న్యాయవాదిపై దాడి చేయడం పట్ల కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిరసన వ్యక్తం చేశారు. కల్వకుర్తి అసోసి యేషన్ అధ్యక్షుడు జే నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురు వారం కోర్టు ఆవరణలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ జిల్లా కోర్టు ఆవరణలో బహిరంగంగా న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గం చర్యని పేర్కొన్నారు. న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటు చేసి న్యాయవాదులకు రక్షణ కల్పిం చాలని ఈ సందర్భంగా కోరారు. దాడి చేసిన పోలీసు వాళ్ళను అరెస్టు చేసి మరొక్కసారి ఇటువంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు లక్ష్మణ్ రాజ్, రాంగోపాల్, బీ మల్లేష్, నాగరాజు, ఎగిరిశెట్టిమల్లేష్, శ్రీను, ప్రశాంత్ శ్రీశైలం పాల్గొన్నారు.



# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం



- ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి

**జడ్చర్ల, నవంబర్ 13 (జనంసాక్షి):** పేదల సొంతింటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఎక్వాయపల్లి గ్రామంలో ప్రభుత్వ సహకారం తో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని గురువారం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పేద కుటు ంబానికి సొంత ఇల్లు కలగాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహాల నిర్మాణం వేగంగా కొనసాగుతోందనీ, ప్రతి అర్హుడికి గౌరవ ప్రదమైన వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్ పర్సన్ జ్యోతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని హెల్త్ ప్రోగ్రాంలు ముందుండేలా చూడాలి

- జిల్లా వైద్య శాఖ అధికారిని డాక్టర్ జె. సంధ్యా కిరణ్మయి

**గద్వాల నడిగడ్డ,నవంబర్ 13 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డిపిహెచ్ఎన్ఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో గురువారం వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న నోడల్ ఆఫీసర్లకు సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిఎంహెచ్ఓ డాక్టర్ జె. సంధ్యా కిర ణ్మయి మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేం ద్రాలలో నోడల్ పర్సన్స్ చాలా కీలకమైన టువంటి అంశామని,అన్ని హెల్త్ ప్రోగ్రాం లయందు టార్గెట్లను పూర్తి చేసి జిల్లాను ముందుకు తీసుకుపోయే విధంగా పనిచేయా లని ఆమె అన్నారు. ము ఖ్యంగా ప్రతి ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ డెలివ రీలు వందకు మించి జర గాలని సమా వేశంలో తెలిపారు. అనంతరం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ప్రసన్న రాణి,డాక్టర్ రిజ్వానా తస్వీర్ హెల్త్ ప్రోగ్రాంలపై మాట్లాడడం జరిగింది. డివిఎల్ఎం నరేంద్రబాబు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటాం

**రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 13(జనం సాక్షి ):** ఖరీఫ్ 2025-26 వరి ధాన్యం కొనుగోళ్లపై గురువారం కలెక్టర్ కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి డి.ఆర్.డి. ఏ.పి.ఎంలు, సి.స ి.లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వెబెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మన జిల్లాలో మొత్తం 190 పీపీసీ ల ద్వారా ధాన్యం కొనుగోలు నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. ప్రధాన ఉద్దేశ్యం రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. తేమ శాతం 17% లోపు ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ట్యాగ్ చేసిన మిల్లులకు, పంపిం చాలని, అలాగే దానికి సంబంధించిన కొనుగోలు పత్రాన్ని సంబంధిత రైతుకు ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా మిల్లులకు వెళ్లరాదని స్పష్టం చేశారు.

అదేవిధంగా, ఆ రోజున కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన వివరాలను అదే రోజున ఓ.పి.లో నమోదు చేసి, బిల్లులను పౌర సరఫరాల సంస్థ డి. ఎం కార్యా లయానికి పంపితే, రైతుల కు మద్దతు ధర చెల్లిం పులు వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జ్‌లు అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని మాని టరింగ్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జ్‌లు ఎవరైనా మోసం లేదా అవ కతవకలకు పాల్పడితే, వారిని సస్పెండ్ చేయడమే కాకుండా ఆ కేంద్రాలను బ్లాక్‌లిస్ట్‌లో చేర్చుతామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం నుండి జిల్లాలో ఇప్పటివరకు 347.680 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 32 మంది రైతుల నుండి కొనుగోలు చేసినట్లు ఆయన తెలిపారు. మిగతా కేంద్రాలలో వచ్చే 2-3 రోజుల్లో కొనుగోళ్ళు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ధాన్యం కొనుగోలు సమయంలో తలెత్తే అవరోధాలు, ఇబ్బందులను అధిగమిస్తూ, ధాన్యం కొనుగోలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు సంబంధిత ఇతర సమస్యలు ఉంటే పౌర సరఫరాల అధికారులను సంప్రదించాలని సూచించారు. సమావేశం లో డి.ఆర్.డి.ఓ నర్సింహులు,జిల్లా పౌర సరఫరాల అధికారి గంప శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డి.ఎం.రవి నాయక్ పాల్గొన్నారు.

# పట్టణంలో దొంగల హల్చల్ భయాందోళనలో పట్టణ ప్రజలు



**గద్వాల రూరల్ నవంబర్ 13(జనంసాక్షి)** గద్వాల పట్టణంలో రెండు చోట్ల దొంగల హల్చల్. బుధవారం రాత్రి పాత హౌసింగ్ బోర్డు, న్యూ హౌసింగ్ బోర్డ్ కాలానీలలో దొంగలు పడ్డారు. పట్టణంలోని పాత హౌసింగ్ బోర్డ్ విశ్వ భారతి స్కూల్ ప్రక్కన ఓ ఇంటిలో 3తులాల బంగారం దొంగలించినట్లు బాధితుడు తెలిపారు.న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇంట్లోకి చొరబడిన దొంగలకు ఎలాంటి వస్తువులు లభిం చకపోవడంతో దొంగతనం జరగలేదని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ సంఘటన స్థలాన్ని చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. క్లూ టీం ద్వారా వేలిముద్రలు సేకరించి సిసి ఫుటేజ్ ను పరిశీలించి దొంగలను త్వరలోనే పట్టుకొని బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు.

# ఉప్పరీపల్లి మామిళ్ళపల్లి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే



**ఉప్పునుంతల జనం సాక్షి :** మండల పరిధిలోని ఉప్పరీపల్లి నుండి మామిళ్ళపల్లి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ గురువారం పరిశీలించారు . అనంతరం వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు కోతకు గురై రాకపోకలకు కొంత ఇబ్బందికరంగా మారిందని ఈ ఒక్క రోడే కాకుండా అన్ని మండలాలు గ్రామాలలో భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ దెబ్బతిన్నాయి స్వయంగా నేనే పరిశీలించి ఎప్పటికప్పుడు మరమ్మతులు చేపడుతున్నామని అదేవిధంగా ఉప్పరీపల్లి మామిళ్ళపల్లి రోడ్డు కూడా మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్,ఇంద్రరెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు రవీందర్ రావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నాకా బంది

**- జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్**

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి ):** ప్రజల శాంతి భద్రతల కోసమే నాకా బంది నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా ఎస్పి డాక్టర్ జి.వినీత్ అన్నారు.

నారాయణపేట జిల్లా మండలం పరిధిలోని 167 కర్ణాటక సరిహద్దులోని కృష్ణ బోర్డర్ చెక్‌పోస్ట్ వద్ద జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో నాకాబందీ నిర్వహించారు.

ఈ తనిఖీలలో ఇద్దరు డీఎస్పీలు, ఇద్దరు సీఐలు, 8 మంది ఎస్సైలు, మొత్తం 65 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు జాగిలాలతో బుధవారం రాత్రి 10:00 గంటల నుండి అర్ధరాత్రి 3:30 గంటల వరకు కొనసాగిన తనిఖీల్లో 367 వాహనాలు తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది.

ఈ తనిఖీలలో భాగంగా పోలీసులు రెండు వరి ధాన్యంతో వస్తున్న లారీలు, ఒక ఇసుక లారీ, 200 లీటర్ల డీజిల్ ను పట్టుకొని స్వాధీనం చేసుకొని వారి పై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఇతర రాష్ట్రాల సరిహద్దులు కలిగి ఉండడం వలన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంకు వచ్చే నిషేదించబడిన డ్రగ్స్, గంజాయి, గుట్కా, ఇసుక, అక్రమ మద్యం, ఇతర మాదక ద్రవ్యాలు పిడిఎస్ రైస్ వంటి ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే ఏవైనా వస్తువుల అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక తనిఖీలు చేసినట్లు ఎస్పీ తెలియజేశారు. రాత్రి వేళల్లో అక్రమ వ్యాపారాలు, చట్ట విరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు, దొంగతనాల నివారణకు, నిరంతరం తనిఖీలు కొనసాగిస్తున్నామ అని తెలిపారు. ఎవరు అక్రమ రవాణా లేదా చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు. సరిహద్దు ప్రాంతాల్లో పహారా బలోపేతం చేయాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు. అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్, డిఎస్పీలు నల్లపు లింగయ్య, మహేష్, సి ఐలు రామ్ లాల్, రాజేందర్ రెడ్డి, ఎస్సై నవిద్ , పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణ బిల్లులో జే.పిసి మెంబర్‌గా ఎంపీ అరుణమ్మ



**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 13(జనం సాక్షి):** భారత రాజ్యాంగ (130వ సవరణ) బిల్లు 2025 జాయింట్ పార్లమెంటరి కమిటీ సభ్యురాలిగా మహబూబ్ నగర్ ఎంపీ డికే అరుణమ్మ నియమితుల య్యారు. మరోసారి పాలమూరు ఎంపీకి కేంద్రం కీలక బాధ్యతలు కేంద్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ జాయింట్ పార్లమెంటరీ కమిటీ తీవ్రమైన నేరారో పణలు ఎదుర్కొంటున్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు సహా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ మంత్రులను 30 రోజుల నిర్బంధం ఉన్నచో ఆ పదవుల నుండి తొలగి ంచే నిబంధనలను ఈ బిల్లులు ప్రతిపాదిస్తున్నది. జమ్మూ కశ్మీర్ పునర్వ్య వస్థీకరణ (సవరణ) బిల్లు 2025,యూనియన్ టెర్రిటరీస్ (సవరణ) బిల్లు 2025 వంటి మూడు కీలక బిల్లులను పరిశీలించనుంది. అంతకుముందు (వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు) 2024 పై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యురాలిగా ఎన్నికైన ఆ బిల్ పాస్ అవడంలో కూడా జే.పిసి సభ్యురాలిగా అరుణమ్మ కీలక పాత్ర పోషించారు.జేపిసి మెంబర్‌గా పాలమూరు ఎంపి అరుణకు కేంద్రం ఇంతటి కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తనను జెపిసి మెంబర్‌గా నియమించిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీకి ఎంపి.డికె అరుణ కృతజ్ఞతలు తెలిపారు.

## న్యాయవాది పై దాడిని నిరసిస్తూ కోర్టు వీధుల బహిష్కరణ

**నారాయణపేట నవంబర్ 13(జనం సాక్షి):** నిర్మల్ జిల్లా కోర్టులో న్యాయవాదిపై కానిస్టేబుల్ దాడి చేయడాన్ని నిరసిస్తూ గురువారం నారాయణపేట జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు కోర్టు విధులనుబహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిర్మల్ కోర్టులో న్యాయ వాది అశోక్‌పై కానిస్టేబుల్ దాడి చేయడమే కాకుండా కారును ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం న్యాయవాదుల రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. న్యాయవాదిపై దాడి చేసిన కానిస్టేబుల్‌ను కఠినంగా శిక్షించాలని కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఉపాధ్యక్షుడు నందు నామా జీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీనియర్ న్యాయవాదులు రఘువీర్ యాదవ్,నారాయణ, సీతా రామారావు, సతీష్, ఆకుల బాలప్ప,ప్రవీణ్ నామాజి,మజీద్ న్యాయవాదులు పాల్గొన్నారు.



# దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేద్దాం : ఎమ్మార్పీఎస్

**వీపనగండ్ల, నవంబర్ 14( జనం సాక్షి)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేస్తూ దళితుల ఆత్మ గౌరవ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామని మీసాల నాగరాజు మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటినుండి నేటి వరకు మధ్య సంఘర్షణ నేటికి కొనసాగుతునే ఉందన్నారు. రాజ్యాంగ అమలును నూటికి నూరు శాతం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ నెల 17న నిర్వహించే ప్రదర్శన కు సామాజిక న్యాయం కోరే శక్తులు న్యాయ వ్యవస్థ స్వతంత్రతను నిలబెట్టే శక్తులను రాజ్యాంగాన్ని పరిరక్షించే దృక్పథం ఉన్నవారందరినీ ఐక్యం చేస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలతో పాటు అగ్రకులలో ఉన్న వారితో ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. ఎమ్మెస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకలపల్లి పరుశురాము మాదిగ, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు మీసాల శ్రీను, మండల అధ్యక్షుడు మీసాల రాజశేఖర్, ప్రవీణ్, బండారు విష్ణు, వర్మ, మీసాల గంగోలి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరు పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపిక



**తెల్కపల్లి/నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, నవంబర్ 13(జనంసాక్షి):**
జావెలిన్ త్రో విభాగంలో 10వ తరగతి విద్యార్థిని జాతీయస్థాయిలో ఎంపిక అయినట్లు తెల్కపల్లి మండలం ఆలేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.నరహరి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అథ్లెటిక్స్ టాలెంట్ ఐడెంటిఫికేషన్ కొరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఖేలో ఇండియా మరియు భారత ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో ఈనెల 10న నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో జరిగిన అస్మితా ప్రోగ్రాంలో భాగంగా జరిగిన పోటీల్లో మా పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని బి.నందిని అండర్ 16 సంవత్సరాల విభాగంలో జావలిన్ త్రో లో ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిందని తెలిపారు.మరియు ఎం మధుప్రియ 7వ, తరగతి ట్రైతాలిన్ సి గ్రూపులో ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. నరహరి మరియు ఫిజికల్ డైరెక్టర్ ఎత్తం బాలయ్య తెలిపారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల తల్లి తండ్రుల కమిటీ చైర్మన్ అమృతమ్మ గ్రామ పెద్దలు విద్యార్థులను అభినందించారు.

# లోన్లు ఇస్తామంటూ ప్రైవేట్ ఫైనాన్స్ ఇళ్ల చుట్టూ చక్కర్లు

**గద్వాల రూరల్ నవంబర్ 13 (జనంసాక్షి) :**
మీకు ఎలాంటి ఆధారాలు లేకునా లోన్లు ఇస్తామంటూ కొన్ని ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీలు జిల్లా కేంద్రంలోని నిరుపేదల ఇళ్ల చుట్టూ చక్కర్లు కొడుతున్నారు.ఇటీవల జిల్లా కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో బిఎస్ఎస్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్ వారు పేదల ఇళ్లకు వెళ్ళి మీకు కుటుంబ జీవన నాణ్యతను మెరుగుపరుస్తామని చిన్న ఋణ సౌకర్యం అందిస్తామని సులభమైన మార్గమని మా దగ్గర లోన్లు తీసుకోండి అని బురిడి కొడుతున్నట్లు సమాచారం.కొంతమంది ఆధార్ కార్డు,రేషన్ కార్డ్ ,బ్యాంక్ అకౌంట్ బుక్కు,రెండు పాస్ ఫోటోలు తీసుకువెళ్లారని కాలనీ వాసులు తెలిపారు. తర్వాత మీది సివిల్ స్కోర్ తక్కువగా ఉందని సివిల్ వచ్చిన తర్వాత ఇస్తామని చెప్పినట్లు వాపోయారు. ఇలా ప్రతి గురువారం ఇలా చెబుతూ రెండు నెలల నుండి కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. 10 వారాలైన లోన్లు ఇవ్వకు ండా పనులకు పోనివ్వకుండా రోజు వారి కూలీ పనులకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉండటంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కుటుంబాన్ని ఎలా నెట్టుకు రావాలని వాపోయారు. సంబంధిత అధికారులు ఆ బ్యాంకు పై ఆరాతీసి చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు వేడుకుంటున్నారు.ఈ విషయమై జనంసాక్షి రిపోర్టర్ మైక్రో ప్రైవేట్ ఫైనాన్స్ సంబంధించిన మేనేజర్ను వివరణ కోరగా.. ఏమీ లేదండి ఫస్ట్ సిబిల్ లేదు 45 రోజులు అయిందన్నారు. ఇపుడు ఒకరికి సిబిల్ స్కోర్ పెరిగింది వారికి లోను ఇస్తామని తెలిపారు.

# మాగనూర్ మండలంలో అదనపు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**మాగనూర్ నవంబర్ 13 (జనం సాక్షి)**
మాగనూర్ మండల రైతుల విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ అదనపు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయించారు.ఆ కేంద్రాలను పిఎసిఎస్ మాగనూర్ ఆధ్వర్యంలో మండలంలోని అడివి సత్యారంలో రెండు సబ్ సెంటర్లు ,గురువారం ప్రారంబించారు. అలాగే కోల్పూర్ సెంటర్‌లో నాలుగు సబ్ సెంటర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ప్రసాద్ రావు,ఏవో సుదర్శన్ గౌడ్ ,ప్రెసిడెంట్ కే వెంకట్ రెడ్డి సీఈవో గోవర్ధన్ రెడ్డి సెంటర్ ఇన్చార్జ్ ఆంజనేయులు ఏఈవోలు రైతులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే

**బ్యాంక్ గ్యారంటీ, అగ్రిమెంట్ చేయని రైస్ మిల్లుకు ధాన్యం కేటాయించే ప్రసక్తే లేదు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

**వనపర్తి బ్యూరో, నవంబర్13 (జనంసాక్షి)**
రైస్ మిల్లులకు ధాన్యం కేటాయించాలంటే 10 శాతం బ్యాంకు గ్యారంటీతో పాటు అగ్రిమెంట్ చేసుకోవాల్సిందే అని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఖరాఖండిగా తేల్చి చెప్పారు.గురువారం సాయంత్రం ఐ డి ఓ సి లోని ఎన్ఐసి హాల్లో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా కోట్లాది రూపాయల వరి ధాన్యం మిల్లులకు అడ్వాన్సుగా ఇస్తుందని అలాంటప్పుడు మిల్లర్లు ప్రతిగా కేవలం 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వడానికి ఇబ్బందులు ఏమున్నాయని మిల్లర్లను నిలదీశారు. వనపర్తి జిల్లాలో 172 రా రైస్ మిల్లులు, 9 పారబైల్డ్ రైస్ మిల్లులు ఉంటే వాటిలో కేవలం 81 రైస్ మిల్లలకు మాత్రమే ఖరీఫ్ సీజన్ లో ధాన్యం కేటాయించేందుకు ప్రభుత్వం అనుమతించినట్లు తెలిపారు.వీటిలో ఇప్పటి వరకు 35 రైస్ మిల్లులు కొంత వరకు బ్యాంకు గ్యారంటీ ఇచ్చారని అయితే ఇచ్చిన గ్యారంటికి తగ్గ వడ్లు మాత్రమే కేటాయించడం జరుగుతుందన్నారు. అందువల్ల



5, 10 లక్షలు కాకుండా మిల్లు కెపాసిటీ బట్టి 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాల్సి ఉంటుందని సూచించారు.అనుమతి పొందిన 81 మిల్లులలో 21 మిల్లులు గతంలో డిఫాల్ట్ అయినవి ఉన్నాయని కానీ రబీ సీజన్‌లో 100 శాతం సి.యం.ఆర్ అప్పగించినందున వారు 25 శాతం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరిగా ఇవ్వాల్సి ఉంటుందన్నారు.ఇప్పటి వరకు బ్యాంకు గ్యారంటీ ఇవ్వని రైస్ మిల్లులు త్వరగా బ్యాంకు గ్యారెంటీ, అగ్రిమెం ట్ ఇచ్చి వడ్లు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న సి.యం.ఆర్ ధాన్యం త్వరగా అప్పగిం చాలని మిల్లర్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్యా నాయక్, జిల్లా సివిల్ సప్లై అధికారి విశ్వనాథ్, డి.యం. సివిల్ సప్లై జగన్మోహన్, అసిస్టెంట్ లీడ్ బ్యాంక్ మేనేజర్ సాయి, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మిల్లర్లు పాల్గొన్నారు.

# సజావుగా పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**





**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్13 (జనం సాక్షి):** జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో గల సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలలో రైతుల కు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సజావుగా పత్తి కొను గోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. గురువారం ఆమె నారాయణ పేట మండలం లింగంపల్లి గ్రామ సమీపంలో గల భాగ్య లక్ష్మి కాటన్ మిల్ కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శిం చారు. కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకువచ్చిన పత్తిని పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న మౌలిక వసతి సదుపాయాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. అమ్మ కానికి తీసుకొచ్చిన పత్తిరైతుతో మాట్లాడి పత్తి ని మిల్ కు ఎలా తీసుకొచ్చారని ప్రశ్నించగా కపాస్ యాప్ ద్వారా స్లాట్ ను బుక్ చేసుకున్నానని, గురువారం స్లాట్ ఉండటంతో మిల్లుకు పత్తిని తీసుకుని వచ్చానని ఆ రైతు కలెక్టర్‌కు తెలిపారు. రైతులకు ఇబ్బంది కాకుండా కొనుగోలు చేపట్టాలని, ప్రతిరోజు కొనుగోలు వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని, రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేపట్టాలని యాజమాన్యానికి సూచిం చారు. అనంతరం కొనుగోలు ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలోని కాంట ాను, దంపింగ్‌లను చూశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ కార్యాలయ కార్యదర్శి,సూపర్ వైజర్, సీసీఐ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన జిల్లా విద్యాధికారి

**రేవల్లి, నవంబర్ 13 (జనంసాక్షి) :** రేవల్లి మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాలలను వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనే రేవల్లి మండలం హాజరు శాతంలో, అన్ని విషయాలలో జిల్లాలో ఉత్తమ స్థానంలో ఉన్నదని అన్నారు. అదేవిధంగా త్వరలో అన్ని పాఠశాలలో మధ్యాహ్నం భోజనము సిలిండర్లపై వంట చేయాలని సూచించారు. పాఠశాల పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని, పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యున్నత స్థానంలో రేవల్లి మండలాన్ని చేర్చాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా 10వ తరగతి విద్యార్థులకు ఇంకా 125 రోజులలో పరీక్షలు ప్రారంభం అవుతున్నం దున విద్యార్థులం దరూ అన్ని సబ్జెక్టులు మంచిగా చదివి 100% ఉత్తీర్ణత సంపాదించాలని సూచిం చారు. ఏఎన్ఓ మహానంది, సీఎమ్ఓ ప్రతాపరెడ్డి, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ప్రసాద్, సిఆర్పి రమేష్ పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు

**- వార్షిక తనిఖీల్లో భాగంగా కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**










**గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనం సాక్షి)**
వార్షిక తనిఖీల్లో భాగంగా గురువారము కోదండాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫార్మ్ టర్న్ ఔట్ తదితర అంశాలను పరిశీలించారు. ఈ స్టేషన్ పరిధిలో ఉన్న ఎన్‌హెచ్ -44 రోడ్డులో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తిం చి, రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని సూచించారు. రోడ్ సేఫ్టీ కోసం ఏర్పాటు చేసిన విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు చురుకుగా పనిచేయాలని ఆదేశించారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించి,ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు జరపాలని, సైబర్ నేరాల నివారణకు కమ్యూనిటీ పోలిసింగ్ కార్యక్రమాలు నిర్వహిం చాలని సూచించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. చివరగా స్టేషన్ నిర్వహణ, రికార్డుల మెయిం టెనెన్స్‌పై సంతృప్తి వ్యక్తం చేసిన ఎస్పీ,మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పిలుపునిచ్చారు. ఈ తనిఖీలో అదనపు ఎస్పీ కె.శంకర్,డీఎస్పీ మొగిలయ్య,సీఐ రవిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర బస్సు జాత ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి



**- సీపీఐ జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనం సాక్షి)**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వందేళ్ల సందర్భంగా గద్వాల నుంచి నిర్వహించే రాష్ట్ర బస్సు జాతాను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నాడు మీడియా సమావేశం ఏర్పాటు చేసి సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడారు.

ఈ సందర్భంగా గద్వాలలో ఈనెల 15న నిర్వహించే సిపిఐ రాష్ట్ర బస్సుజాతను జయప్రదం చేయాలని జాత ప్రారంభోత్సవానికి సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి,సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల నరసింహ లు తదితరులు ముఖ్యఅతిథులుగా జాతను ప్రారంభిస్తారని జిల్లా కార్యదర్శి బి. ఆంజనేయులు అన్నారు. ఈ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏర్పడి వందేళ్లు అవుతున్న సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ దేశం కోసం ఈ దేశంలో ఉండే సామాన్యులు పేద ప్రజలు,కార్మికులు,రైతులు, ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన సంఘటనలను త్యాగాలను విజయాలను నెమరు వేసుకుంటూ భవిష్యత్తులో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు దేశాన్ని సమైక్యంగా నిర్మించేందుకు పార్టీని బలోపేతం చేసేందుకు ఈ బస్సుజాత కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అలాగే వందేళ్ళ సిపిఐ ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 26వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లాలో ఐదు లక్షల మంది తో భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క సభకు ప్రపంచ దేశాల నుంచి ఇతర రాష్ట్రాల నుంచి కమ్యూనిస్టు మేధావులు హాజరవుతారని పేర్కొన్నారు. కావున వందేళ్ల ఎర్రజెండా పోరాట చరిత్రను చాటి చెప్పేందుకు సిపిఐ రాష్ట్ర బస్సు జాతులను నిర్వహించ తలపెట్టిన సందర్భంగా ఈ నెల 15వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమానికి కార్మికులు రైతులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగింది.దీని విజయవంతానికి సిపిఐ పార్టీ కార్యకర్తలు ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలని కోరారు. నేడు ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిన సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని, దేశాన్ని సగర్వంగా సమైక్యంగా నిలిపేందుకు ఎర్రజెండా నాయకత్వంలో సిపిఐ ఆధ్వర్యంలో మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కామ్రేడ్ రంగన్న, కామ్రేడ్ ఆశన్న, జిల్లా సమితి సభ్యులు ప్రవీణ్, పరమేష్ పాల్గొన్నారు.




## నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 13(జనం సాక్షి) :** నిర్దేశించిన లక్ష్యాలను నెలాఖరు నాటికి సాధించాలని, ప్రతి మండలంలో లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్త్రీ నిధి రివ్యూ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వయం సహాయక సంఘాలపై అప్పు నిలువ 74.5 కోట్లు ఉండగా 9 కోట్ల 76 లక్షలు బకాయిలు ఉన్నాయని నవంబర్ నెల చివరి వరకు బకాయి మొత్తం వసూలు చేసి జిల్లా రికవరీనీ 90 శాతానికి పెంచాలని ఏ పీఎం, సీసీలను ఆదేశించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 40 కోట్లు రుణాలు పంపిణీ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.22.68 కోట్లు పంపిణీ చేశారనీ, మిగతా మొత్తాన్ని తొందరగా పూర్తి చేయాలన్నారు.లోన్ బీమా, ప్రమాద బీమా క్లైమ్ లను వారం రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గ్యాంగ్వర్, డిఆర్‌డిఓ మొగులప్ప, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అరుంధతి, డీపీవో సుధాకర్ రెడ్డి, స్త్రీ నిధి జిల్లా రీజినల్ మేనేజర్ తిరుపతయ్య, డిపిఎంలు, ఏ పీ ఎం లు, సీసీలు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు అవగాహన



**నారాయణపేట నవంబర్ 13 (జనం సాక్షి):**
అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వయోవృద్ధుల వారోత్సవాలలో భాగంగా గురువారం బిసి కాలనీ నారాయణపేట అంగన్వాడి సెంటర్లో వయోవృద్ధులతో అవగాహన నిర్వహించారు. తల్లిదండ్రుల వయోవృద్ధుల చట్టం, ఓల్డ్ ఏజ్ హెూమ్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ఆటపాటలు ఆడించడం జరిగింది. గెలిచిన వారికి ఈనెల19 న బహుమతులు అందిస్తున్నట్లు ఎఫ్ఆర్ఓ సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో నష్టముక్తభారత్ వాలంటీర్ లక్ష్మీకాంత్ అంగన్వాడి టీచర్ అరుణ జ్యోతి, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు రావడం సంతోషం

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి ):**
ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడం పట్ల లబ్ధిదారులు సంతోష వ్యక్తం చేస్తున్నారు. గురువారం కృష్ణ మండల కేంద్రానికి చెందిన మెహరాజ్ బేగం ఇంద్రమ్మ ఇల్లు పథకం ద్వారా కొత్త ఇల్లు నిర్మాణం కొరకు భూమి పూజ చేసి నిర్మాణ పనులను యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా లబ్దిదారు మంత్రి వాకిటి శ్రీహరికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థుల నుంచి దోపిడీ

**- శ్రీ చైతన్య స్కూల్‌పై ఏబీవీపీ ఆగ్రహం**

**వనపర్తి బ్యూరో నవంబర్ 13 జనం సాక్షి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య స్కూల్‌లో పరీక్ష ఫీజుల పేరుతో విద్యార్థులపై అధిక మొత్తాలు వసూలు చేస్తున్నారని,అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నేతలు ఆరోపించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జ్ఞానేశ్వర్ స్కూల్ వద్దకు చేరుకొని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. ఆయన మాట్లాడుతూ పరీక్ష ఫీజు పేరుతో విద్యార్థులను దోపిడీ చేయడం చాలా దారుణం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్ష ఫీజు 125 మాత్రమే ఉండగా, ఈ స్కూల్‌లో ప్రతి విద్యార్థి నుండి 800 వసూలు చేస్తున్నారు. ఇది పూర్తిగా తప్పు అని అన్నారు. వనపర్తి మండల విద్యాధికారి కే.మద్దిలేటి కి ఫోన్ చేసి స్కూల్ దగ్గరికి పిలవడం జరిగిందని,వారు స్వయంగా స్కూల్ వద్దకు వచ్చి విద్యార్థులను కలిసి వాస్తవాలు తెలుసుకున్నారు.అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్‌ను పిలిచి అధిక ఫీజులు వసూలు చేసిన విషయంపై లేఖ రాయించుకున్నారని, తెలిపారు.ప్రభుత్వ సెలవు దినాలలో స్కూల్ నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ స్కూల్ ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారని, తెలిపారు.ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు నందు, సంతోష్ ఇతరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి పిఆర్వోకు ప్రశంసాపత్రాలు

**- రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత**



**సంగారెడ్డి, నవంబర్13( జనం సాక్షి)**

పిఆర్వో శిక్షణలో భాగంగా సంగారెడ్డి జిల్లా (పిఆర్వో) జిల్లా ప్రజా సంబంధాల అధికారి పి. నాగరాజు కు రాష్ట్ర డిజిపి శివధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం స్వీకరించారు. హైదరాబాద్‌లోని పెట్లబుర్జ్ సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ (సీపీటీసీ) నందు మూడు రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్లకు (పిఆర్వోస్) నిర్వహించిన శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా ముగింపు సందర్భంగా శిక్షణ పూర్తి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజీపీ రమేష్ రెడ్డి ఐపీఎస్, డీసీపీ (సిఏఆర్) రక్షిత మూర్తి, శిక్షణా సమన్వయకర్త మధుసూదన్, తెలంగాణ సురక్ష బృందం సభ్యులు పాల్గొన్నారు.

# 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంజయ్య**



**సంగారెడ్డి, నవంబర్ 13( జనం సాక్షి)**

జిల్లా గ్రంథాలయ సంస్థ, సంగారెడ్డిలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈనెల 14 నుంచి 20 వరకు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ జిల్లా చైర్మన్ అంజయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవముల ప్రారంభోత్సవము "గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డా"శ్రీయస్.ఆర్.రంగనాథన్, కీ"శే" శ్రీ పండిత్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటాలకు పుష్పాల మాలతో అలంకరణ, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమ ఉంటుందన్నారు. 15న పుస్తక ప్రదర్శన, పఠనము, పుస్తక సమీక్ష 16న గ్రంథాలయాలపై ప్రత్యేక అవగహన, గ్రంథాలయాల ప్రాముఖ్యత అభివృద్ధి, వినియోగం 17న సెమినార్, క్విజ్ కార్యక్రమం, గ్రంథాలయ ప్రతిజ్ఞ 18న వ్యాస రచన, ఉపన్యాసము "నా గ్రంథాలయం- నా ప్రేరణ, "గ్రంథాలయాలు: జ్ఞాన హృదయాలు, డిజిటల్ వర్సెస్ ముద్రణా గ్రంథాలయాలు 19న మహిళలు,బాలబాలికలు, మానసిక వికలాంగుల ప్రత్యేక కార్యక్రమాలు, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమము (కుట్లు అల్లికలు,రంగోలి, విద్య దినోత్సవము ముగింపు వేడుక, గ్రంథాలయాల ప్రాముఖ్యత వివరిస్తూ ప్రదర్శన, 20న బహుమతి ప్రధానం కార్యక్రమంలో విశిష్ట అతిధులచే ప్రసంగాలు, ముగింపు వందన సమర్పణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠకులు అధిక సంఖ్యలో హాజరై గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**– రాజగోపాల్పేట ఎస్సై వివేక్**

**నంగునూరు నవంబర్ 13 (జనం సాక్షి)**

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని రాజగోపాల్పేట ఎస్సై వివేక్ అన్నారు. గురువారం మండలంలోని బద్దిపడగ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్ గంజాయి ఇతర మత్తు పదార్థాలు డ్రగ్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించి ఈ సందర్భంగా ఎస్ఐ వివేక్ షీటీమ్ యొక్క ప్రాముఖ్యత, నిర్వహించే విధుల గురించి, సైబర్ నేరాల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన సైబర్ నేరాల గురించి సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100,,సిద్దిపేట షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 , స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ పద్మ, ఉపాధ్యాయులు , సిద్దిపేట షీటీమ్ సిబ్బంది ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుల్ ప్రవీణ్, మహిళా కానిస్టేబుల్ రజిని మమత పాల్గొన్నారు.



## కరాటే టోర్నమెంట్ కోసం సుమన్‌కు ఆహ్వానం

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 13 :** "జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ" వారి ఆధ్వర్యంలో డిసెంబర్ నెలలో జరిగే రాష్ట్రస్థాయి కరాటే టోర్నమెంట్ కు కరాటే లెజెండ్ డాక్టర్ సుమన్ తల్వార్‌ని ముఖ్య అతిథిగా హాజరు కావడానికి ఫెడరేషన్ చీఫ్ డాక్టర్ ఎంఎస్ పాషా, కార్యవర్గ సభ్యులు కలిసి సుమన్‌ని సన్మానించి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎల్లా దాసు, జనరల్ సెక్రటరీ చింతల మల్లేశం,టెక్నికల్ డైరెక్టర్ ప్రభాకర్, నవీన్,నాగరాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## భార్యను కత్తితో పొడిచి భర్త రైలు పక్కన మృతి

**తూప్రాన్ నవంబర్ 13( జనం సాక్షి)::**

మతిస్థిమితం తప్పిన వ్యక్తి భార్యను కొడవలి తో గాయపరిచి సోదరుడి మనవరాలును బిల్డింగ్‌పై నుంచి తోసేసి అనుమానస్పద స్థితిలో రైలు పట్టాల ప్రక్కన చనిపోయి ఉన్న ఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మండలం వెంకటపూర్ (పిటి) గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగడి శంకర్ రెండు రోజులుగా మతిస్థిమితం కోల్పోయి ప్రవర్తిస్తున్నాడు. బుధవారం నాడు సోదరుడి మనవరాలును బిల్డింగ్‌పై నుంచి తోసేసి తరువాత భార్యపై కత్తితో దాడి చేశాడని తెలిపారు. వారు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వెళ్లగా ఇంటిదవద్ద ఉన్న శంకర్ ఈ రోజు ఉదయం రైలు పట్టాల పక్కన చనిపోయి ఉన్నాడు. ఆత్మహత్య నా లేక ప్రమాదవశాత్తు జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. అంగడి శంకర్‌కు భార్య అనిత ఇద్దరు కూతుర్లు ఉన్నారు. తూప్రాన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## స్వర్ణనిధి డిపాజిట్ సద్వినియోగం చేసుకోవాలి

**పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి**

**444,రోజులకు ఫిక్స్ డిపాజిట్‌పై అత్యధిక వడ్డీ రేటు 7.75 శాతం**

**సీనియర్ సిటిజెన్లకు 8.25 శాతం**



**కొడిపల్లి నవంబర్ 13, (జనంసాక్షి)**

జిల్లా సహకార కేంద్ర బ్యాంకు వారి సహకారంతో డిపాజిట్ సేకరణ మహోత్సవం కొనసాగుతున్న సందర్భంగా మండల కేంద్రమైన కౌడిపల్లి డిసిసిబి బ్యాంకులో తేదీ 01- 11- 2025, నుండి 30-11- 2025,వరకు స్వర్ణనిధి డిపాజిట్ స్కీమ్ డిపా జిట్ల సేకరణ కొనసాగుతుంది. ఒక్క లక్ష రూపాయలు ఆపై డిపాజిట్ చేసుకున్న ఖాతాదారునికి 444, రోజులకు 7.75 శాతం సీనియర్ సిటిజెన్లకు 8.25 శాతం పిక్స్ డిపాజిట్ చేసుకున్న ప్రతి ఖాతాదారునికి ఇవ్వనున్నట్లు పిఎసిఎస్ చైర్మన్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి, గురువారం రోజు బ్యాంకు ఖాతాదారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిపాజిట్ కి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించి తెలియజేశారు. అనంతరం చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాట్లాడుతూ... బంగారు ఆభరణాలపై అత్యధిక రుణ సౌకర్యం గ్రాముకు 7400 రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. బంగారు ఆభరణాలపై 25 లక్షల వరకు రుణం పొందవచ్చు అన్నారు. ఖాతాదారుల విలువైన వస్తువుల భద్రతకోసం లాకర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేశామన్నారు. ఖాతాదారుల కోసం బ్యాంకు అన్ని విధాలుగా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ చిన్న చిన్న%శీ% రెడ్డి, బ్యాంకు మేనేజర్ కే వేణుగోపాల్ రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ రాజేందర్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, సెక్రటరీ దుర్గా గౌడ్, సిబ్బంది సుధాకర్, విష్ణు, అనిల్, రైతులు రాజాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# భూ సర్వే వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి బ్యూరో నవంబర్ 13 జనంసాక్షి**

జిల్లాలో చేపడుతున్న వివిధ నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న భూ సర్వే ప్రక్రియలను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ జిల్లాలోని వివిధ నీటిపారుదల ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గణప సముద్రం రిజర్వాయర్ కోసం భూసేకరణలో భాగంగా పెండింగ్‌లో ఉన్న 197 ఎకరాలకు సంబంధించి ఎంజాయ్మెంట్ సర్వే ఈ నెల 30వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్‌లో భాగంగా అవార్డు పూర్తయిన 28 ఎకరాలకు పరిహారం చెల్లించే ప్రక్రియ పూర్తి చేయాలని, అదేవిధంగా ఇంకా పెండింగ్‌లో ఉన్న భూసేకరణకు సర్వే ఈనెల చివరిలోపు పూర్తి చేయాలన్నారు. సవాయిగూడెం గ్రామంలో ఖాన్ చెరువు ద్వారా పంటలకు సాగునీరు అందించేందుకు కాలువ నిర్మాణం కోసం అటవీ శాఖ నుంచి అనుమతులు వచ్చిన వెంటనే రెండు నెలల్లో వేగంగా పూర్తి చేయాలని ఆదేశిం చారు. ల్వాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో భాగంగా కేశంపేట, దత్తాయిపల్లి, సవాయిగూడెం గ్రామాల పరిధిలో సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. బుద్ధారం రిజర్వాయర్ కు సంబంధించి 97 ఎకరాల పీఎన్ఈ నెలాఖరుకు పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో నీటిపా రుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ చంద్రశేఖర్, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సర్వే ఏడి బాలకృష్ణ, ఇతర రెవె న్యూ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

500 రూపాయలు బోనస్సు ఇస్తున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం అని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం, మహి ళలను అన్ని విధాలుగా ఆదుకొని సోలార్, పెట్రోల్ బంక్, ఇందిరా క్యాంటీన్ ఐకెపి సెంటర్ల ద్వారా మహిళలకు కమిషన్లు ఇచ్చి కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. ప్రజలు గమనించి ప్రభుత్వానికి ఎప్పుడూ అండగా ఉండాలని వారు కోరారు. ఇంతే కాకుండా రైతు రుణమాఫీ సన్న బియ్యం పథకం మహిళ లకు ఉచిత బస్సు ప్రయాణం నూతన రేషన్ కాడు పంపిణీ వంటి అభివృద్ధి పథకాలు ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని వారు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు కట్ల అనంత రెడ్డి, మాజీ జెడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, సీఎం ప్రవాసి ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి, ఏవో రమేష్, ఏపీఎం, తిరుపతయ్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మేడమోని భాస్కర్, గ్రామ మహిళ సంఘం అధ్యక్షురాలు, మహిళా సంఘ సభ్యులు రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు నారాయణపేట జిల్లాలో సమాచార కమిషనర్ల పర్యటన

- కలెక్టర్ పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో నవంబర్ 13(జనం సాక్షి):** నారాయణపేట జిల్లాలో ఈ నెల 14న సమాచార కమిషనర్లు పర్యటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లా కలెక్టరేట్ లో సమాచార హక్కు చట్టం - 2005 కు సంబంధించిన పెండింగ్ అప్పీళ్ల పరిశీలన చేస్తారని అన్నారు. జిల్లాకు ఈ నెల 14న శుక్రవారం జిల్లాకు ముగ్గురు రాష్ట్ర సమాచార కమిషనర్లు విచ్చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా సమాచార కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ల పోస్టులు ఖాళీ ఉండటంతో సమాచార హక్కు చట్టం - 2005 ద్వారా దరఖాస్తులు చేసుకున్న అప్పీళ్లు అనేకం పెండింగ్ లో ఉండిపోయాయని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక సమాచార కమిషనర్లను నియమించడంతో పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించేందుకు మార్గం సుగమం అయిందన్నారు. ఇందులో భాగంగానే స్టేట్ చీఫ్ సమాచార కమిషనర్ డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, సమాచార కమిషనర్ -1 పి.వి. శ్రీనివాసరావు, సమాచార కమిషనర్ -2 మొసినా పర్వీన్ జిల్లాలో పర్యటించి సమాచార హక్కు చట్టం 2005 ద్వారా పెండింగ్ లో ఉన్న అప్పీళ్లను పరిష్కరించనున్నారు. సమాచార కమిషనర్లు నారాయణపేట జిల్లాకు చేరుకొని ఉదయం 10 గంటలకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని పౌర సమాచార అధికారులు, అప్పీలేట్ అధికారులకు సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పిస్తారు. అనంతరం పెండింగ్ అప్పీళ్లపై సమీక్ష నిర్వహిస్తారు. నారాయణ పేట జిల్లాకు సంబంధించిన పెండింగ్ అప్పీళ్లను పరిశీలించి పరిష్కరిస్తారని తెలియజేశారు. జిల్లాలోని ప్రజలు సమాచార హక్కు చట్టం కు సంబంధించిన తమ ఫిర్యాదులు ఉంటే కమిషనర్ల ముందు హాజరై తమ ఫిర్యాదులు పరిష్కరించుకో వచ్చని కలెక్టర్ తెలియ జేశారు.

## వెను వెంటనే తరలించాలి



**పాపన్నపేట, నవంబర్ 13 (జనంసాక్షి) :** రైతు సేవా సహకార సంఘం పరిధిలోని కొత్తపల్లి, ఎల్లాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం మెదక్ జిల్లా సహకార శాఖ అధికారి కరుణాకర్, అసిస్టెంట్ రిజిస్టర్ శ్రీనివాస్ సందర్శించారు. వరి ధాన్యాన్ని వెను వెంటనే రైస్ మిల్లు కు తరలించాలని సంఘం సిబ్బందిని, కొనుగోలు కేంద్రం ఇన్చార్జిలను ఆదేశించారు. ఈసందర్భంగా ఆ సంఘం సీఈవో వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# రెండు మట్టి టిప్పర్లను పట్టుకున్న పోలీసులు






**తూప్రాన్, నవంబర్ 13( జనం సాక్షి)::** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రం లోని టాటా కాఫీ సమీపంలోని కొండల నుండి రాత్రుల్లో అక్రమంగా మట్టిని తరలి స్తున్నరాన్న సమాచారం మేరకు తూప్రాన్ పోలీసులు తరలిస్తున్న టిప్పర్లను పట్టుకుని స్వాధీన పరుచుకుని కేసు దర్యాప్తు చేశారు. ఇకమీదట ఎవరైనా సరే అక్రమంగా మట్టిని తరలిస్తే ఉపేక్షించేది లేని కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ. శివానందం తెలిపారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంపు

- జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు

**మెదక్ జిల్లా బ్యూరో, నవంబర్ 13 (జనం సాక్షి):** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు పోటీ పరీక్షల ఉచిత కోచింగ్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ప్రకటనలో మాట్లాడుతూ, తెలిపారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుపేద, గ్రామీణ యువతకు వివిధ పోటీ పరీక్షల నిమిత్తం ప్రత్యేక ఉచిత కోచింగ్ క్యాంపు ఏర్పాటు చేయబడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న అభ్యర్థులకు సరైన మార్గదర్శకత్వం, శిక్షణ మరియు మానసిక ప్రేరణ అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టబడినదని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలోని గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు. దరఖాస్తులు రేపటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు స్వీకరించబడతాయని, ఎంపికైన అభ్యర్థుల కోసం శిక్షణ కార్యక్రమం ఈ నెల 20వ తేదీ నుండి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ఒక ఇన్స్ట్రక్టర్ నిరంతర



పర్యవేక్షణలో కొనసాగనుందని, అభ్యర్థులు క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో పాల్గొని తమ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ సూచించారు. జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ యువత అభివృద్ధికి, సామాజిక సేవకు అంకితభావంతో పనిచేస్తుందని తెలిపారు. పోటీ పరీక్షల ద్వారా గ్రామీణ యువత ఎదుగుదలకు, ప్రభుత్వ సేవల్లో స్థానం సంపాదించడానికి ఈ కోచింగ్ క్యాంపు కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు పేర్కొన్నారు.

# పీఆర్వో ,ప్రజలతో పోలీసులను కలిపే వంతెన కావాలి

సఫలీకృతుడైన వనపర్తి పోలీస్ పిఆర్ఓ రాజా గౌడుకు అరుదైన గౌరవం దక్కింది. మీ రాత -ప్రజల్లో విశ్వాసం పెంచి పోలీసు ప్రతిష్ట పెరగాలని, వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకాంక్షించారు. ప్రతిభకు గుర్తింపు, సేవకు గౌరవాన్ని అందుకున్న వనపర్తి పిఆర్ఓ, డీజీపీ చేతులమీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. హైదరాబాదులోని పేట్లబుర్జ్ సిటీ పోలీసు ట్రైనింగ్ సెంటర్‌లో మూడు రోజులపాటు జరిగిన పీఆర్వోల శిక్షణ శిబిరం ఘనంగా ముగిసింది. ఈముగింపు కార్యక్రమ లో




డీజీపీ శివదర్ రెడ్డి, శిబిరంలో ప్రతిభ కనబర్చిన పీఆర్వోలను అభినందించి, ప్రశంస పత్రాలు అందజేశారు. వనపర్తి జిల్లా పీఆర్వో ఎస్. రాజ గౌడ్ అద్భుత ప్రతిభ కనబర్చి నందుకు తెలంగాణ రాష్ట్ర డిజిపి, చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నదున గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీరావుల గిరిధర్, పిఆర్వో రాజా గౌడ్ ను అభినందిస్తూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పీఆర్వో, ప్రజలతో పోలీసులను కలిపే వంతెనలు కావాలని, ప్రతి సంఘటనలో పోలీసుశాఖ నిజమైన రూపాన్ని సమాజానికి చేర్చడం మీ ముఖ్యమైన బాధ్యతని, మీ మాట, మీ రాత ప్రజల్లో విశ్వాసం కలిగించేలా ఉండాలని సమాచారం స్పష్టంగా, సమయానికి అందించడం ద్వారా పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరుగుతుం దని, ఈ సోషల్ మీడియా యుగంలో ప్రొఫెష నల్ కమ్యూనికేషన్ ఎంతో కీలకం అని అన్నారు.



# బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న దేవాలయం

**మల్దకల్ నవంబర్ 13 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 25 నుండి ప్రారంభం కానున్నాయి. దేవాలయంలోని ఏర్పాట్లను ఇప్పటినుండి ప్రారంభించారు. దేవాలయం రంగులు వేసే పనులు తుదిదశకు చేరుకోవడంతో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు. ఇక్కడ ఆగమ శాస్త్ర ప్రకారం బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం మాఘమాసంలో జరుగుతాయి.టెంకాయల వేలం, తలనీలాలు, కొబ్బరి చిప్పలు తదితర వాటికి వేలంపాటలు ఇప్పటికే పూర్తి చేశారు. 2న కళ్యాణోత్సవం, 3న తిప్పోత్సవం తెప్పోత్సవం తెప్పోత్సవం,4న మహారథోత్సవం కార్యక్రమాలు జరుగుతాయి.

# వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రఘునందన్ రావు



**నంగునూరు,నవంబర్ 13 (జనం సాక్షి) :** నంగునూరు మండలం కొండంరాజుపల్లి గ్రామ వాస్తవ్యులు సిద్దిపేట పట్టణంలోని అడ్వకేట్ తుంగ కనకయ్య కుమారుడు వివాహం సందర్భంగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు తుంగ కనకయ్య గారింటికి చేరుకుని వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. అనంతరం టి స్నాక్స్ తీసుకుంటూ పలువురు అడ్వకేట్లను కలిశారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**చారకొండ,నవంబర్ 13 (జనంసాక్షి)**
మండలానికి సంబంధించిన 30 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాసింగ్,చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ ఉమా, సింగిల్ విండో చైర్మన్ జెల్ల గురువయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్,మండలాధ్యక్షుడు జంకింది బలరాం గౌడ్,అధ్యక్షుడు ఎరుకల గణేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్,మాజీ జెడ్పిటిసి భీముడు నాయక్, గోరేటి శివ,సింగిల్ విండో డైరెక్టర్ కుమ్మరి జగన్,కందికంటి శ్రీను,కేశముని శంకరయ్య, గుండె శివ,జెసిబి వెంకటయ్య, సహదేవ్, మహేందర్,నిజాం,జగన్ తదితరులు ఉన్నారు.



# క్రీడల్లో బంగారు పథకాలు సాధించిన ఆకునూరు విద్యార్థులు

**– అభినందించిన ఉపాధ్యాయ బృందం**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 13 :**
సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామ విద్యార్థులు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ నెల 12న ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నారాయణరావుపేట, సిద్దిపేటలో నిర్వహి ంచిన యోగాసన అండర్ 14,17 క్రీడలలో ఆకు నూరు గ్రామ జడ్పీహెచ్ ఎస్ పాఠశాల బాలికలు ఎంపికై ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆర్టిస్ట్ యోగ విభాగంలో పి.అవంతిక, ఎన్.సాత్విక, రిథమిక విభాగంలో పి. అవంతిక ఎన్.సాత్విక, ట్రెడిషనల్ విభాగంలో పి. వైష్ణవి లు బంగారు పథకాలను సాధించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన ఈ




విద్యార్థులు ఈనెల 15,16, 17 తేదీల లో కరీంనగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులు, పీఈటీ కవితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శనిగరం వీరస్వామి ఎస్ఎంసీ చైర్మన్ సైదా బేగం, ఉపాధ్యాయులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలోవిద్యార్థి ప్రతిభ




**మల్దకల్ నవంబర్ 13 (జనంసాక్షి)**
టి షార్ట్,తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలలో అమరవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థి కె. కేశవర్ధన్,రాష్ట్ర స్థాయిలో ఉపన్యాస పోటీలలో ప్రథమ స్థానం సాధించారు.ఈ బహుమతిని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు,టీ షార్ట్ సీఈఓవేణుగోపాల్ రెడ్డి,టీఎస్ జిహెచ్ఎంఎ రాష్ట్ర అధ్యక్షులు రాజ గంగారెడ్డి,రాష్ట్ర జనరల్ సెక్రటరీ గిరిధర్ అందజేశారు. ఈ ఉపన్యాస కార్యక్రమంలో 33 జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొనగా టి షార్ట్ లైవ్ కార్యక్రమంలో అద్భుతమైన వాగ్దాటితో,అనర్గళంగా ప్రసంగించి జోగులాంబ గద్వాల జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో వినిపించేలా చేసి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన కేశవర్ధన్ ను,జిల్లా విద్యా శాఖాధికారి విజయలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్, ఉపాధ్యాయులు అనిత,విష్ణు,ధనుంజయ్ , పాఠశాల ఉపాధ్యాయ బృందంఅభినందించారు.

# వాచ్‌మెన్ అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటనపై కలెక్టర్ సీరియస్

- ప్రభుత్వ పాలిటెక్నిక్ హాస్టల్ ఘటనపై చర్యలు
- వాచ్‌మెన్ శేఖర్ విధుల నుంచి తొలగింపు

**సంగారెడ్డి, నవంబర్ 13( జనం సాక్షి)**
సంగారెడ్డి ఇస్మాయిల్ ఖాన్ పెట్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వాచ్ మెన్ అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించారు. పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ అందించిన వివరాల ప్రకారం, నవంబర్ 12 రాత్రి హాస్టల్ వాచ్‌మెన్ శేఖర్ మద్యం సేవించి, వండిన అన్నం గిన్నెలో కాళ్లు పెట్టిన ఘటన చోటుచేసుకుంది. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ఇస్మాయిల్ ఖాన్ పేట్ ఎస్సీ , ఎస్టీ బాలుర హాస్టల్‌లో చోటుచేసుకున్న ఘటనపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించారు. సంఘటనపై పూర్తి నివేదికను కోరుతూ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ను తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంగారెడ్డి పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ పి .జానకి దేవి ఇచ్చిన రిపోర్టు ప్రకారం ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఘటనకు బాధ్యుడైన వాచ్‌మెన్ శేఖర్‌ను విధుల నుండి తక్షణమే తొలగించడం జరిగిందని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. అలాగే కాంట్రాక్టర్‌కు హెచ్చరిక జారీచేశారు. ప్రతి రోజు హాస్టల్ పర్యవేక్షణ కోసం ఒక ఉపాధ్యా యుని ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన భోజనం అందించాల్సిందిగా ప్రిన్సిపాల్‌ను హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వసతి గృహాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# కలెక్టర్‌ను కలిసిన డిఎం అండ్ హెచ్ఓ



**గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ జె.సంధ్య కిరణ్మయి గురువారము జిల్లా కలెక్టర్ సంతోష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంతోష్ వైద్య అధికారిని అభినందిస్తూ, జోగు లాంబ గద్వాల జిల్లాను అన్ని పారా మీటర్స్‌లో ముందు ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వైద్య అధికారికి సూచించారు.

# నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ జాబ్ మేళా

**- జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక**

**గద్వాల నడిగడ్డ, నవంబర్ 13 (జనం సాక్షి) :**
జోగులాంబ గద్వాల జిల్లాలోని నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీలలో శిక్షణ, ఉపాధి కల్పించుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళా జిల్లా ఉపాధికల్పనా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన ఉదయం 11:00 గంటల నుండి 2:00 గంటల వరకు ఐడిఓసిలోని ఎఫ్–30/1 కలెక్టరేట్ నందు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయసు కలిగి,విద్యార్హత ఎస్ఎస్సి, ఇంటర్, ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలని అన్నారు. జాబ్ మేళాలో ఎం పికైన నిరుద్యోగులకు శిక్షణ అనంతరం కర్నూలు, గద్వాల,ఐజ లోని పుష్కల్ ఆగ్రోటిక్ లిమిటెడ్ ఎస్‌బిఐ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని జిల్లా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరారు.

# జవహర్ నవోదయ విద్యాలయం సందర్శించిన కలెక్టర్



**మహబూబ్‌నగర్ నగర్ బ్యూరో నవంబర్ 13 (జనం సాక్షి)**

:జిల్లా కేంద్రంలో బండమీది పల్లి జవహర్ నవోదయ విద్యాలయంను గురువారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి గురువారం సందర్శిం చారు. విద్యాలయం లో ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంత మంది పని చేస్తున్నారు వివరాలు తెలుసుకున్నారు. కిచెన్,డార్మిటరీస్ పరిశీలించారు. కిచెన్ లో మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించి అక్కడే ఉన్న కూరగాయలు తాజాగా లేకపోవడం గమనించి ఎప్పటికప్పుడు తాజా కూరగాయలు తీసుకోవాలని ఆదేశించారు అక్కడినుండి ఆరవ తరగతి కి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడి బోధన,అభ్యసన కృత్యాలు,సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని లు పాటలు పాడారు. బాలికలు పాడారు. ఉపాధ్యా యులతో మాట్లాడుతూ విద్యాలయంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టి.వి.,డబుల్ డెక్కర్ కాట్స్,పర్నిచర్, సి.సి.కెమెరాలు,సోలార్ ప్లేట్స్ ఏర్పాటు అవసరం ఉందని తెలిపారు. నవోదయ విద్యాలయ వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమంగా తరలిస్తే చర్యలు

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ పి,అమరేందర్**



**ఉప్పునుంతల జనం సాక్షి :** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని నాగర్ కర్నూల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ పి అమరేందర్ అన్నారు మండల పరిధిలోని దాసర్లపల్లి గ్రామ సమీపంలోని దుందుభి నదిని వారు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాసర్లపల్లి గ్రామ ప్రజలు గ్రామ సమీపంలో నడుస్తున్న ఇసుక అక్రమ రవణపై ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఫిర్యాదుపై పూర్తి విచారణకు గ్రామ ప్రజలతో కలిసి దుందుభి నదిని సందర్శించడం జరిగిందన్నారు. ఇసుకను అనుమతులు లేకుండా తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని వారు హెచ్చరించారు. ఇసుక తరలిస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేయాలని తాసిల్దార్‌కు అనుమతులు జారీ చేశారు. ఇసుకను తరలించడం వలన భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని ఓవర్ లోడ్ తో టిప్పర్లు వెళ్లడం ద్వారా రోడ్లు గుంతలమయంగా మారాయని గ్రామస్తులు మా దృష్టికి తీసుకొచ్చారని వారన్నారు. అదేవిధంగా దుందిబి నదికి వెళ్లకుండా గోతులు తీయడం జరిగిందని మండల అధికారులు ఎప్పటికప్పుడు అక్రమ ఇసుక రమణపై నిగా పెట్టాలని వారు సూచి ంచారు. వారితోపాటు ఉప్పునుంతల తాసిల్దార్ అద్దంకి సునీత ఆర్ఐ రామకృష్ణ దాసర్లపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రగతికి కృషి చేయాలి

ప్రణాళికను త్వరగా చేయాలని, జిల్లాలోని చిన్న, వెనుకబడిన పంచాయితీలు, గ్రామాలను అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో లాంటి పంటలను సాగు చేస్తున్న రైతులను ప్రోత్సహించడంతో పాటుగా ములుగు గ్రామంలో వ్యవసాయ క్షేత్రాలను నిర్వహిస్తున్న యువ రైతులను అదర్శంగా చూపి మరికొంత మందిని ప్రోత్సహించాలని సూచించారు. అన్ని మండల కేంద్రాల్లో వార సంతలు నిర్వహించే ప్రాంతాల్లో కమ్యూనిటీ, పబ్లిక్ టూలెట్లను ఏర్పాటు చేయాలని, సందరం క్యాంపు కొరకు వచ్చే బాధితులను సహాయసహకారాలు అందించాలని సూచించారు. దూరప్రాంతాల నుంచి వచ్చే రైతుల ధాన్యం లోడును దించుకోవడంలో మిల్లర్లు రైతులను తరుగు పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని దృష్టికి వచ్చిందని, ఎలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రానికి బయటి రాష్ట్రాల నుంచి చేప పిల్లలను తెచ్చి మత్స్యకారులకు పంపిణీ చేయడం జరుగుతుందని, అలా కాకుండా స్థానికంగా చేప పిల్లల పెంపకం కేంద్రాల ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని, తద్వారా మత్స్యకారులకు నాణ్యమైన తెలంగాణ చేప పిల్లలను అందించగలమని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రులపై గట్టి నిఘా పెట్టాలని, ప్రతి ఆసుపత్రిలో ఫైర్ సేఫ్టీ, పార్కింగ్ స్థలాలు లేకుండా నిర్వహిస్తున్నారని వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కచ్చితంగా ప్రతి ఆసుపత్రిలో రేట్ చార్టులు ఉండేలా చర్యలు తీసుకోవాలని, యంసీహెచ్ లపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. గజ్వేల్ ఆసుపత్రిలో పనిచేయని సిబ్బందికి వేతనాలు చెల్లిస్తున్నారని, వాటిని రికవరీ చేయాలని, రోగులకు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిందిగా సూచిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటుగా అలాంటి వారెవరు ఆసుపత్రి ఆవరణలో లేకుండా కఠినంగా వ్యవహరించాలని, నూతన ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి గజ్వేల్ ఆసుపత్రి నిధుల వివరాలను అందించాలని ఆదేశించారు. లక్ష పైగా కార్మికులు ఉన్నచోట ఈఎస్ఐ ఆసుపత్రి మంజూరు చేస్తారని, వారి వివరాలను సమర్పిస్తే ఈఎస్ఐ ఆసుపత్రి కొరకు ప్రతిపాదనలు పంపిస్తానని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద లబ్ది పొందిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో చేనేత కార్మికుల కోసం అప్రెల్ పార్క్ కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. కాటన్ కొనుగోలులో తేమశాతం చూపుతూ రైతులను మిల్లర్లు ఇబ్బందులు గురిచేయకుండా చూడాలని, మిల్లులోపలికి వచ్చిన లారీలపై కవర్లు కప్పే బాధ్యత మిల్లర్లు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని, ఎక్కడ దళారుల ప్రమేయం లేకుండా కొనుగోలు జరిగేలా చూడాలని అధికారులను యంపీ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయా శాఖల అధికారులు, మునిసిపల్ కమిషనర్లు, దిశా కమిటీ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ షాక్ తో పాడి ఆవు మృతి



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 13 :** చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలోని నిరుపేద రైతు పట్నం నర్సవ్వకు చెందిన పాడి ఆవు విద్యుత్ షాక్ కు గురై గురువారం మృతి చెందింది. సుమారు లక్ష రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితురాలు ఆవేదన వ్యక్తం చేసింది. విద్యుత్ అధికారులు, ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## పోలీసులు దర్యాప్తు ముమ్మరం



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 13(జనం సాక్షి ):**

మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యన్మంగండ్ల గ్రామ శివారులో గుర్తు తెలి యని సుమారు 25 నుండి 30 సంవత్సరాల వయస్సు గల వ్యక్తిని గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేసి, అనం తరం శవాన్ని కాల్చివేసినట్లు సమాచారం అందింది. స్థలాన్ని పరిశీలించిన పోలీసులకు, ఆ వ్యక్తి కుడి చేతి మణికట్టు వద్ద కషాయం రంగు దారం కట్టబడి ఉన్నట్లు గమనించారు. ఈ ఘటనపై నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి, దర్యాప్తును వేగవంతం చేశారు. సమాచారం ఉన్న వారు కూడా దయచేసి పోలీసులను సంప్రదించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ : కాటా సుధారాణి

**అమీన్పూర్, నవంబర్ 13 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మధుర నగర్ కాలనీలో ఉండే పార్టీ సీనియర్ నాయకుడు మస్తాన్ నాయుడు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరారు. గురువారం ఆయన ఆసుపత్రి నుంచి ఇంటికి రావడంతో ఆయన ఇంటికి వెళ్లి ఆమె పరమశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నమ్ముకున్న కార్యకర్తలకు ఎప్పుడు కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. కార్యకర్తలు అందరూ ధీమాగా ఉండాలని పేర్కొన్నారు. మస్తాన్ నాయుడుని పరామర్శించిన వారిలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి స్థానిక నాయకులు ఉన్నారు.

## రేషన్ బియ్యం పంపిణీ లో డీసీసీ జనరల్ సెక్రెటరీ




**మానవపాడు, నవంబర్ 13 (జనం సాక్షి) :** మానవపాడు మండల పరిధిలోని, కొర్విపాడు గ్రామంలో రేషన్ డీలర్ ఇటీవల సస్పెండ్ కావడం వలన, ఈ సందర్భంగా ఏఐసీసీ కార్యదర్శి. డాక్టర్ ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాను సారంగా, గ్రామ ప్రజలకు తాత్కాలిక డీలర్ తో రేషన్ బియ్యం దుకాణం ప్రారంభి ంచడం జరిగినది. జిల్లా డీసీసీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ సిరాజ్ మాట్లా డుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని మహమ్మద్ సిరాజ్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని ఈ సందర్భంగా మహమ్మద్ సిరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి,రుక్మత్ దౌల, వలి, రసీదు, రవి, శేఖర్, కేకే మధు, రవి,భీమన్న, డీలర్ ఉషన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉపాధ్యాయులపై వివక్షత

**- టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు రమేష్**

**మానవపాడు, నవంబర్ 13 (జనం సాక్షి)**

మానవపాడు మండలంలోని ఉపాధ్యాయులతో టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యం లో సభ్యత్వం నమోదు కార్యక్ర మాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పట్ల వివక్షత చూపుతుందని, ఉపాధ్యా యులను సమస్యల వలయంలో తీసేస్తున్నారని టీఎస్ యుటిఎఫ్ గద్వాల జిల్లా అధ్యక్షుడు రమేష్ అగ్ర వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హెల్త్ కార్డ్స్, చెల్లుబాటు అయ్యేలా పిఆర్సి వెంటనే తెలంగాణ రాష్ట్రంలోనూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానో పాధ్యాయుడు ఆనందం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## వైరింగ్ షార్ట్ సర్క్యూట్‌కు గురై మంటలు

**రాజాపూర్, నవంబర్ 13(జనంసాక్షి) :** మండల పరిధిలోని గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి కి చెందిన హార్వేస్టర్, కల్లేపల్లి గ్రామంలో మొక్కజొన్న కోతకు వెళ్ళగా హార్వేస్టర్ లో వైరింగ్ షార్ట్ సర్క్యూట్‌కు గురై మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం తెలిపడంతో, అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలను ఆర్పివేయడంతో కోతలకు వచ్చిన వరిపంటకు పెను ప్రమాదం తప్పిందని రైతులు తెలిపారు. కానీ హార్వేస్టర్ రైతు రాజేశ్వర్ రెడ్డి దాదాపు పది లక్షల నష్టం వాటిల్లిందని అంటున్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**హత్నూర, నవంబర్ 13 (జనం సాక్షి) :** మండలంలోని దౌలాపూర్ గ్రామంలో పశు సంవర్ధక శాఖ, సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం ఉచిత పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గర్భకోశ వ్యాధులకు చికిత్సలు,చూడి పరీక్షలు నిర్వహించడంతో పాటు దూడలకు, గొర్రెలు,మేకలకు నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని పశు వైద్యురాలు హేమలత,సంధ్యారాణి అన్నారు. సిబ్బంది సుధాకర్,సంగమేశ్వర్, భాగ్యలక్ష్మి, విశ్వేశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.



## 1250 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి

**- అయ్యప్ప స్వాములను కలిసిన మహేశ్వర శర్మ సిద్ధాంతి**

**సంగారెడ్డి, నవంబర్ 13( జనం సాక్షి)**
అయ్యప్ప మాలాధారణతో కాలినడక ద్వారా ప్రయాణం చేసి దైవాన్ని దర్శిస్తే మోక్షం లభిస్తుందని జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి అన్నారు. సంగారెడ్డి నుండి తిరుపతి, కాణిపాకం, అరుణాచలం మీదుగా శబరిమల వరకు పాదయాత్రగా వెళ్తున్న రాము గురుస్వామి ఆధ్వర్యంలోని పాదయాత్ర అయ్యప్ప స్వాముల బృందాన్ని గురువారం తమిళనాడు రాష్ట్రంలోని వేదసం దూర్ వద్ద జ్యోతిర్వాస్తు విద్యాపీఠ వ్యవస్థాపకులు మహేశ్వర శర్మ సిద్ధాంతి శర్మ కలిశారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములతో కొద్దిసేపు మాట్లాడారు.. కాలినడక ద్వారా ప్రయాణం చేసి దైవాన్ని దర్శిస్తే మోక్షం లభిస్తుందని అన్నారు. కేవలం నడక ద్వారా ప్రయాణం చేసి దైవాన్ని దర్శిస్తే దాన్ని తీర్థయాత్ర అంటారని ఆయన




తెలిపారు. ఇప్పటివరకు 1250 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములను ఆయన అభినందించి ఆశీర్వదించారు.ఇంకా 250 కిలోమీటర్లు ప్రయాణం పూర్తి చేసుకొని శబరిమల అయ్యప్ప స్వామి దర్శనం చేసుకొని దిగ్విజయంగా సంగారెడ్డి చేరుకోవాలని మహేశ్వర శర్మ సిద్ధాంతి స్వాములకు తన ఆశీస్సులు అందజేశారు.

## ఇంద్రేశం రహదారి మరమ్మతులు

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్చెరు నవంబర్13(జనంసాక్షి)**
అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంజర్ల వరకు గల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించేందుకు త్వరలో హెచ్ఎండిఏ ద్వారా రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గురువారం పటాన్చెరు పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంజర్ల వరకు 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న బీటీ ప్యాచ్ వర్క్ పనులకు ఎమ్మెల్యే జీఎంఆర్



శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన పటాన్చెరు పట్టణానికి ఇంద్రేశంతో పాటు. రామేశ్వరం బండ, పెద్దకంజర్ల, చిన్న కంజర్ల, ఐనోలు, బచ్చు గూడెం, పోచారం తో పాటు నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు ఈ రహదారినే వినియో గిస్తారని తెలిపారు. గతంలో ఇంద్రేశం నుండి పెద్దకంచెర్ల వరకు 22 కోట్ల రూపా యలతో రహదారి విస్తరణ పనుల కోసం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనివార్య కారణాల వలన విధుల కేటాయింపు రద్దు కావడం మూలంగా.. తిరిగి రహదారి వరమ్మతులు చేపట్టారని. ప్రస్తుత ప్రభుత్వంలోని మంత్రులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని తెలిపారు.త్వరలో రహ దారి విస్తరణ పనులు సైతం ప్రారంభిస్తామని తెలిపారు. ప్రస్తుతానికి 20 లక్షల రూపాయల ప్రభుత్వ నిధులతో బీటీ ప్యాచ్ వర్క్ పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా పనులు చేపట్ట నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిఏ ఈ చంద్రశేఖర్, ట్రాఫిక్ సిఐ లాలు నాయక్, మాజీ ప్రజాప్రతినిధులు దుర్గా రెడ్డి, రామచందర్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాహసిల్దార్ శ్రీనివాస్

**కృష్ణ, నవంబర్ 13 (జనం సాక్షి) :** మండలం తంగిడిగి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం తాహసిల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. 3 మంది రైతుల దగ్గర మొత్తం 807 క్వింటల్ వరి ధాన్యం సెంటర్లో క్వింటాల్ వరి ధాన్యం రైతుల దగ్గర కొన్నారని అని తెలిపారు. 16%, 17% తేమ ఉన్న ధాన్యం ప్రభుత్వం కొన్నారని తెలిపారు. అనంతరం ఈ వరి ధాన్యాన్ని హిందూపూర్ శివారులో ఉన్న సూగూరేశ్వర, వసుధా, మిల్లుకు, పంపారని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం, వేయించి లారీలను, లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని తెలిపారు. అన్ని కేంద్రాలకు సరిపడా గన్నీ బ్యాగులు, సమరకూర్మాలని తహసిల్దార్ శ్రీనివాస్ ఆదేశించారు. ఎఈవో అభిలాష, జిపివ్ రాజేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

# భవనం కూలి ఇద్దరు కార్మికులు మృతి



**మహబూబ్ నగర్ బ్యూరో నవంబర్ 13 (జనం సాక్షి):**
జిల్లా కేంద్రంలో ఘోర దుర్ఘటన చోటు చేసుకుంది. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఓ భవనం ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మృత్యువాత పడ్డారు. ఓ పురాతన భవనానికి యాజమాని మరమ్మతుల పనులు చేపట్టారు. మధ్యాహ్నం సమయంలో ఓ వైపు భవనంలో కార్మికులు పనులు చేస్తుండగా.. మరో వైపు ఇంటి ఆవరణ ఉన్న రావి చెట్టును తొలగించే ప్రయత్నం చేశారు. భవనం కింద ఉన్న రావి చెట్టు వేళ్ళు కదలడంతో ఒక్క సారిగా భవనం కూలిపోయింది. ఇది గమనించిన ఓ వ్యక్తి అక్కడి నుంచి బయటకు పరుగులుతీసి ప్రాణాలు కాపాడుకోగా.. లోపల నిర్మాణ పనులు చేస్తున్న మరో ఇద్దరు శిథిలాల కింద ఉండిపోయారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసే ప్రక్రియ చేపట్టారు. ఇరుకుగా ఉండటంతో సహాయ చర్యలు చేపట్టేందుకు, శిథిలాలను తొలగించేందుకు శ్రమించాల్సి వచ్చింది. ఒక మగ వ్యక్తి మృతదేహం లభ్యం కాగా, శిథిలాల కింద మరొకరు ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు భవన యజమానిపై కేసు నమోదు చేయగా.. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు విచారణ చేపట్టారు.

**ఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే యెన్నం**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద ప్రమాదవశాత్తు మృతి చెందిన భవన నిర్మాణ కార్మికులకు న్యాయం చేస్తామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఎమ్మెల్యే సహాయక చర్యలు పరిశీలించారు. సంఘటన జరిగిన తీరును, ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పురాతన భవనం ఒకటి తొలగించే ప్రయత్నం లో జరిగిన ప్రమాదం వలన ఒక్కసారిగా భవనం నేలమట్టం కావడంతో భవనం క్రింద పనిచేసే ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద చిక్కుకొని మరణించారని వెల్లడించారు. భవన యజమాని



ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోకుండానే పాత భవనాన్ని మరమత్తులు, తొలగించే ప్రయత్నం చేశారని తెలిపారు. రాజు అనే గుమాస్తా చెప్పిన వివరాల ప్రకారం ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద ఉండిపోయారని తెలిసిందన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే మున్సిపల్, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను రక్షించేందుకు ప్రయత్నాలు చేశారని , దురదృష్టవశాత్తు ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మరణించడం బాధాకరమని అన్నారు. యజమానిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, బాధితులకు న్యాయం చేస్తామని పునరుద్ఘాటించారు. మృతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన పరిహారం వారి కుటుంబ సభ్యులకు అందజేస్తామని స్పష్టం చేశారు. మహబూబ్ నగర్ జిల్లాకేంద్రంలో ఉన్న పాత భవనాలను



పరిశీలించి శిథిలావస్థలో ఉన్న వాటికి నోటీసులు జారీ చేసి, భద్రతా చర్యలు తీసుకొని తొలగించాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట టి పిసిసి ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్, పోలీసు అధికారులు తదితరులు ఉన్నారు.

**సహాయక చర్యలు పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో పురాతన భవనం కూలి ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు మృత్యువాత పడ్డ విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంఘటన స్థలంకు చేరుకుని పరిశీలించారు. చేపట్టాల్సిన సహాయక చర్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి పర్యవేక్షించాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం పోలీస్, నగర పాలక సంస్థ, అగ్నిమాపక శాఖలు సంఘటన స్థలంలో సహాయక చర్యలు చేపట్టి శిథిలాల నుండి ఇద్దరి మృత దేహాలు వెలికి తీశారు. జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఎస్.పి.రత్నం, డి.ఎస్.పి. వెంకటేశ్వర్లు, జిల్లా అగ్నిమాపక అధికారి కిషోర్, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

## చెరువులో చేపలు వదిలిన శాఖమత్స్యశాఖ



**గట్టు ,నవంబర్ 13 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేటి దొడ్డి మండల కేంద్రంలోని గువ్వలదిన్నే గ్రామంలో ఎర్రదొడ్డి చెరువులోని మత్స్యశాఖ ఆధ్వర్యంలో 30 వేల చేప పిల్లల ను వదలడం జరిగినదనీ బిజెపి మండల అధ్యక్షుడు జి శ్రీపాదరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ముదిరాజులు చేపల పెంపకము వలన మంచి ఆదాయము సమకూర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జంగిలప్ప, తెలుగు జిందాప్ప, తెలుగు వీరేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేకాటస్థావరలపై దాడి

**గట్టు, నవంబర్ 13 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం బోయిలగూడెం గ్రామ శివారులో పేకాట స్థావరంపై గురువారం పోలీసుల దాడి చేశారు. ఈ దాడిలో పదిమంది వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై కేటి మల్లేష్ అన్నారు. ఏడు బైకులు, 1,65,000, రూపాయలు నగదు, 11 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకులపై దృష్టి పెట్టండి

### వెనుకబడిన విద్యార్థులను ప్రోత్సహించాలి
### మునిపల్లి మోడల్ పాఠశాల పరిశీలన
### ఆర్జెడి విజయలక్ష్మి

**సంగారెడ్డి, నవంబర్ 13( జనం సాక్షి) :** వచ్చే వార్షిక పరీక్షల్లో విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులపై దృష్టి పెట్టాలని రీజనల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి విద్యార్థులకు సూచించారు. గురువారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్, కాలేజ్ ని ఆకస్మికంగా పరిశీలించారు. ముందుగా పాఠశాలలోని తరగతి గదులు, ప్రయోగశాలలు, లైబ్రరీ , మధ్యాహ్న భోజనం తదితర నిర్వహణ పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యారులతో ముచ్చటించారు. సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ.. వచ్చే వార్షిక పరీక్షల్లో పదవ తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించేందుకు పోటీపడాలన్నారు. ఉపాధ్యాయులు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రత్యేక తరగతుల ద్వారా విద్యను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తెలిపారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులలో సమా వేశం ఏర్పాటు చేసి పాఠశాల, విద్యార్థుల అభివృద్ధి కొరకు తీసుకొవలసిన చర్యలపై చర్చించి సలహాలిచ్చారు. కార్యక్రమంలో డిసిఈబి సెక్రెటరీ లింబాజీ , ప్రిన్సిపాల్ మల్లిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థులు అంకితభావంతో చదవాలి

### జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్ యం .ప్రియాంక

**గట్టు, నవంబర్ 13 (జనం సాక్షి) :** విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా సోషల్ మీడియా దూరంగా ఉంచి,ఆ సమయాన్ని చదువుకు వినియోగిస్తే తప్పకుండా మంచి ఫలితాలు వస్తాయని జిల్లా ఉపాధి కల్పన అధికారి డా. యం. ప్రియాంక అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల గట్టు మండలం జెడ్పీహెచ్ఎస్ తపెట్లమోర్స్, గోర్లఖానుదొడ్డి పాఠశాలలో 9వ,10వ తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మరియు మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,విద్యార్థులు చిన్నప్పటి నుంచే తమ లక్ష్యాలను స్పష్టంగా నిర్ణయించుకోవాలని,ఆ లక్ష్య సాధనకు ప్రణాళిక,క్రమశిక్షణ, సమయపాలన అత్యంత అవసరమని పేర్కొన్నారు. విజయం కోసం భయం,సోమరితనం దూరం పెట్టి,నిరంతర కృషి, అంకిత భావంతో చదవాలని సూచించారు. ఎంత ఎక్కువగా చదివావో కాదు,ఎంత అర్థం చేసుకున్నావోనే విజయానికి పూనాధులు అనివిద్యార్థులను ప్రేరేపించారు. అలాగే రోజుకు 7 గంటల నిద్ర,8 గంటల చదువు, 9 గంటల ఇతర పనులు అనే క్రమాన్ని పాటిస్తే మంచి ఫలితాలు వస్తాయని వివరించారు. సమయాన్ని వృథా చేయకుండా సోషల్ మీడియా దూరంగా ఉంచుకోవాలని, పరీక్షా భయాన్ని జయించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు. నీ లక్ష్యం నిన్నునిద్రపోనివ్వకపోతేనే ఆ లక్ష్యం నీ జీవితాన్ని మార్చుతుందని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు. తదుపరి ఆమె పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేసి,విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలని వంట సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.





## కోదండపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**మానవపాడు, నవంబర్ 13 (జనం సాక్షి ) :** వార్షిక తనిఖీలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఎర్రవల్లి మండల పరిధిలోని కోదండాపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణ, రికార్డులు, సిబ్బంది క్రమశిక్షణ, యూనిఫార్మ్ టర్న్ అవుట్ తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు, ఈ స్టేషన్ పరిధిలో ఉన్న ఎన్ హెచ్ 44 రోడ్డులో ప్రమాదాలు నివారించేందుకు బ్లాక్ స్పాట్స్ గుర్తించి, రాత్రి సమయంలో రోడ్డు పక్కన వాహనాలు నిలిపి నిద్రించే డ్రైవర్లకు ముందస్తు హెచ్చరికలు ఇవ్వాలని ఎస్పి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శంకర్ నాయక్, డీఎస్పీ మొగులయ్య, సిఐ రవిబాబు, ఎస్సై మురళి, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆషాడేపై అవగాహన సదస్సు



**వీపనగండ్ల నవంబర్ 14 (జనం సాక్షి) :** వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఆశా డే కార్యక్రమం నిర్వహించి పలు సూచనలు సలహాలు వివరించిన, జిల్లా వైద్యాధికారి డిడిఓ డాక్టర్ వంశీకృష్ణ మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ గర్భిణి మహిళల రిజిస్ట్రేషన్ మెరుగుదల సంస్థ గత ప్రసవాలను హాస్పిటల్లో జరిగే ప్రసవాలను ప్రధాన లక్ష్యమని ప్రధాన లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు కర్ణశ్రీ, భాగ్యశ్రీ, కవిత, కేశవులు, కమల విజయ కుమారి జాంగిర్ ఏఎన్ఎంలు ఆశవ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములపల్లి వెంకన్నను సన్మానించిన వర్తక సంఘ ప్రముఖులు



**ఖమ్మం (జనంసాక్షి) :** ఖమ్మం వర్తక సంఘం ఎన్నికలు ఈ నెల 16 న జరగనున్నాయి. ప్రధాన పదవులకు పోటీ రసవత్తరంగా ఉంది. కాగా వర్తక సంఘంలోని పలు శాఖలు ఏకాగ్రీవం అయ్యాయి. దాల్‌మిల్స్ శాఖకు వేములపల్లి వెంకటేశ్వరరావుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 20 సంవత్సరాల నుండి ఈ పదవిలో ఆయన కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో వేములపల్లిని ఘనంగా సత్కరించారు. భద్రాది బ్యాంకు చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ ప్యానెల్ సభ్యులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.